# 10 నిత్యజీవితంలో గణితం

**కింది సన్నివేశాలను చూడండి. ఇలాంటి సందర్భాలలో పాల్గొన్నపుడు అందరికీ గణితం ఉపయోగపడుతుందా? అయితే ఎలా?**



ప్రశాంత్ ఉదయం 7 గం॥లకు నిద్ర లేచాడు. బస్టాపుకు ఉదయం 7.50 గం॥లకు అతని స్కూల్ బస్సు వస్తుంది. బస్ స్టాపుకు నడచి వెళ్లడానికి 5 ని॥ల సమయం పడుతుంది. అతను స్కూల్‌కు తయారవడానికి ఎంత సమయం ఉంటుంది?



రీచ బస్సులో ఇరుపక్కల మరియు ప్రతి వరుసలో కూడా సమానంగా సీట్లు ఉండటాన్ని గమనించింది. వాటిని లెక్కించింది. ఇరుపక్కల 12 చొప్పున సీట్లు ఉన్నాయి. అయితే బస్సులో మొత్తం ఎన్ని సీట్లు ఉన్నాయి?



రమేష్ ఉదయం నుండి అరటి పండ్లు అమ్మాడు. ఉదయం అతని వద్ద 320 అరటి పండ్లు ఉండగా, సాయంత్రం 54 మిగిలాయి. అతను అమ్మిన పండ్లు ఎన్ని?



సరోజిని అన్నం వండుటకు 25 నిమిషాలు, కూరచేయుటకు 20 నిమిషాలు మరియు రసానికి 15 నిమిషాలు సమయం తీసుకుంటుంది. వీటిని 8 గంటలకు సిద్ధం చేయాలంటే ఆమె వీటి తయారికోసం ఎన్ని గంటలకు వంటగదికి వెళ్లాలి.

మీరు ఇలాంటివి మరికొన్ని నిత్యజీవితంలో గణితం ఉపయోగించే సందర్భాలను ఆలోచించి చెప్పగలరా?

© NCERT not to be republished

**బొమ్మల దుకాణం**




1. పై చిత్రాన్ని జాగ్రత్తగా గమనించండి. కొన్ని ఆట వస్తువులు ఖరీదుతో సహా ఇవ్వబడ్డాయి. నీ వద్ద ₹ 50 ఉన్నాయి. వీటితో కనీసం ఏవైనా 3 బొమ్మలు కొనాలి. నీ వద్ద ఉన్న మొత్తం డబ్బుతో ఏ 3 బొమ్మలు కొంటావో ఉదాహరణలో చూపిన విధంగా పట్టికలో రాయండి.

| బొమ్మల పేర్లు | చెల్లించిన ధర |
|---|---|
| ఉదాహరణ: విమానం + బాతు + బంతి | ₹ 50 |
| | |
| | |
| | |
| | |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

**బంక మట్టితో బొమ్మలు చేద్దాం.**

2. సుధీర్ బంకమట్టితో ఏనుగు, పిల్లి మరియు ఎలుక బొమ్మలను తయారు చేయదలచెను. ఏనుగు బొమ్మకు 5 కిలోల బంక మట్టి, పిల్లికి 3 కిలోలు మరియు ఎలుకకు 1 కిలో అవసరమగును. అన్ని బొమ్మలతయారికి ఎన్ని కిలోల బంక మట్టి అవసరమగును?



| **బొమ్మలు** | **అవసరమగు బంకమట్టి** |
|---|---|
|  | ______ కిలోలు |
|  | ______ కిలోలు |
|  | ______ కిలోలు |

**మొత్తం బంకమట్టి =** ______ **కిలోలు**

పై విధంగా మరికొన్ని లెక్కలను తయారుచేయుము.

**రియా రిబ్బనుల ఖరీదు**

3. రియా బజారులో 3 రంగుల రిబ్బన్లు కొన్నది. వాటిలో 3 నీలం రిబ్బన్లు, 5 ఎర్ర రిబ్బన్లు, 10 ఆకుపచ్చ రిబ్బన్లు ఉన్నాయి.

| **రిబ్బన్లు** | **1 రిబ్బను ధర** |
|---|---|
|  |  |
|  |  |
|  |  |

రియా దుకాణుదారునికి యిచ్చిన మొత్తం డబ్బు ఎంత? ______

© SCERT not to be republished

**సంతోష్ తరగతి గది**

4. సంతోష్ తరగతి గదిలో నేలపై పెంకులు పరిచారు. అవి ఎన్ని ఉన్నాయో తెలుసుకోవాలని లెక్క పెట్టసాగాడు. మీరు లెక్కించడంలో అతనికి సహాయం చేయండి.


1వ వరుస →

2వ వరుస →

3వ వరుస →

4వ వరుస →

5వ వరుస →





**పై బొమ్మ ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.**

(అ) ఒక వరుసలో ఎన్ని పెంకులు ఉన్నాయి?

(ఆ) అలా ఎన్ని వరుసలున్నాయి?

(ఇ) నేలపై మొత్తం ఎన్ని పెంకులు ఉన్నాయి?

(ఈ) ఎన్ని నీలి రంగు పెంకులు ఉన్నాయి?

(ఉ) ఎన్ని ఎరుపు రంగు పెంకులు ఉన్నాయి?

**సూర్య ఊరికి వెళ్లాడు.**

5. సూర్య తాతయ్య ఊరికి సైకిల్‌పై వెళ్లాడు. తాతయ్య ఊరికి చేరడానికి అతనికి 1 గంట సమయం పట్టింది. తిరుగు ప్రయాణంలో నడుచుకుంటూ రావడంతో అతనికి ఇంటికి చేరడానికి 3 గంటల సమయం పట్టింది. సూర్య మొత్తం ప్రయాణానికి ఎంత సమయం పట్టింది?

| దూరం | | పట్టిన సమయం |
|---|---|---|
| ఇంటి నుంచి ఊరికి | : | |
| ఊరి నుంచి ఇంటికి | : | |
| మొత్తం సమయం | : | |



ఒక వేళ సూర్య నడుచుకుంటూ తాతయ్య ఊరికి వెళ్లివస్తే ఎంత సమయం పడుతుంది?

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

**శిఖా అమ్మమ్మ ఊరు వెళ్తుంది.**

6. (అ) శిఖా తన అమ్మమ్మ ఊరికి వెళ్లాలి. ఆ ఊరి బస్సు ఉదయం 9 గం॥లకు బయలుదేరుతుంది. ఊరు చేరడానికి 3 గంటల సమయం పడుతుంది.
ఏ సమయానికి శిఖా ఊరు చేరుతుంది?



(ఆ) శిఖా బస్టాండు వెళ్లేసరికి తను వెళ్లాల్సిన బస్సు 2 గంటలు ఆలస్యంగా బయలుదేరుతుందని తెలిసింది. అయితే ఆమె తన ఊరికి ఏ సమయానికి చేరుకుంటుంది?

పై విధంగా సమయం సందర్భాలతో కూడిన మరిన్ని లెక్కలు తయారుచేసి వాటిని సాధించండి..

**సీమ చేసిన టీ.**

7. సీమా చాలా రుచికరంగా టీ చేస్తుంది. ఒక కప్పు టీకి 2 చెంచాల చక్కెర వాడుతుంది. ఈ రోజు వాళ్లింటికి నలుగురు అతిథులు వచ్చారు. సీమా అతిథులకు, తన తల్లిదండ్రులకు టీ తయారుచేస్తుంది.



(అ) వారి కోసం మొత్తం ఎన్ని కప్పుల టీ తయారు చేయాల్సి ఉంటుంది?

(ఆ) టీ లో వేయడానికి ఎన్ని చెంచాల చక్కెర అవసరం?

**రియా బట్టలు ఉతకడం.**

8. (అ) హరీష్, కవితలు వారింటిలోని ట్యాంక్‌ను పూర్తిగా నీళ్లతో నింపారు.

హరీష్ తెచ్చిన నీళ్లు **27** లీటర్లు

కవిత తెచ్చిన నీళ్లు **23** లీటర్లు

ట్యాంక్ పూర్తి పరిమాణం ☐ లీటర్లు



(ఆ) రియా ట్యాంక్‌లోని నీటితో బట్టలు ఉతికింది. ఇంకా ట్యాంక్‌లో 37లీ నీరు మిగిలింది. ఎన్ని లీటర్ల నీరును రియా వాడింది?

© SCERT not to be republished


**హాస్టల్‌లో పాల వినియోగం.**

9. (అ) ఒక హాస్టల్‌లో, విద్యార్థులకు రోజూ 24 లీటర్ల పాలను వినియోగిస్తారు. అయితే ఒక వారంలో వారికి ఎన్ని లీటర్ల పాలను వినియోగిస్తారు?

(ఆ) ప్రతి విద్యార్థికి వారానికి 2 లీటర్ల పాలను ఇస్తారు. హాస్టల్‌లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?

**బిల్లును తయారు చేద్దాం.**

10. సుజిత్ మార్కెటుకు వెళ్లాడు. అతను 6 సబ్బులు, 1 కిలో చక్కెర, 4 కిలోల ఉల్లిగడ్డలు, 10 కిలోల బియ్యం, 2 లీటర్ల పల్లి నూనె, 5 తాళ్లు కొని తెచ్చాడు.




© SCERT not to be published

**పై ధరల ఆధారంగా దుకాణదారునికి బిల్లు చేయడంలో సహాయపడండి.**

| క్ర.సం. | వస్తువులు | యూనిట్ ధర | పరిమాణం | మొత్తం ధర |
|---|---|---|---|---|
| 1 | సబ్బు | | | |
| 2 | చక్కెర | | | |
| 3 | ఉల్లిగడ్డ | | | |
| 4 | బియ్యం | | | |
| 5 | పల్లి నూనె | | | |
| 6 | తాడు | | | |
| | | | **మొత్తం** | |

## ఇవి చేయండి

1. స్టేషనరీ దుకాణానికి వెళ్లండి. కింది వస్తువుల ధరలు తెలుసుకోండి. 6 పెన్సిళ్లు, 3 రబ్బర్లు, 2 షార్పనర్లు, 10 నోటు పుస్తకాలు, 5 స్కేళ్లు, 4 పెన్నులు. వీటికి చెందిన బిల్లును తయారుచేయండి.

2. రజని వద్ద 12 లడ్డూలు ఉన్నాయి. ఆమే వీటిని రిచ, షాలిని, ప్రీతిలకు సమానంగా పంచింది. ఒక్కొక్కరికి ఎన్ని లడ్డూలు వచ్చాయి?

3. ఒక గులాబీ తోటలో 12 వరుసలలో మొక్కలు ఉన్నాయి. ప్రతి వరుసలో 6 చొప్పున మొక్కలు ఉన్నాయి. ఆతోటలోని గులాబీ మొక్కలెన్ని?

4. పూలదండను తయారు చేయడానికి 96 సెం.మీ. తాడును 6 సమాన భాగాలుగా చేసారు. ఒక్కొక్క దండ పొడవు ఎంత ఉంటుంది?

5. ధోని ప్రతి రోజు 3 లీటర్ల పాలు త్రాగుతాడు. 30 రోజులలో అతను ఎన్ని పాలు త్రాగుతాడు?

6. మహేష్ రోజుకు ₹ 375 సంపాదిస్తాడు. వీటిలో రోజుకు ₹ 200 ఖర్చుచేస్తాడు. ఒకరోజుకు అతను ఎంత డబ్బును మిగులుస్తాడు?

7. సీమ ప్రతిరోజు 3 గంటలు చదువుతుంది. వారం మొత్తంలో ఆమె ఎంత సమయం చదువుతుంది?

© SCERT not to be republished